SCR సర్వోన్నత న్యాయస్థాన నివేదికలు 280

**ది స్టేట్ ఆఫ్ మద్రాస్**
**వెర్సస్**
**సి. జి. మీనన్ మరియు మరొకరు.**

1954
మే, 19

**[మెహర్ చంద్ మహాజన్, ప్రధాన న్యాయమూర్తి., ఎస్. ఆర్. దాస్,గులాం హసన్, భగవతి మరియు జగన్నాధదాస్ న్యాయమూర్తులు.]**

*భారతదేశ రాజ్యాంగం – భారతదేశం – సార్వభౌమ ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యం – పారిపోయిన నేరస్థుల చట్టం, 1881 (44 విక్టోరియా చాప్టర్ 69), సబ్ సెక్షన్ 12 మరియు 14 – రాజ్యాంగం అమల్లోకి వచ్చిన తర్వాత భారతదేశానికి వర్తిస్తుందా – భారత నేరస్థుల అప్పగింత చట్టం , (XV ఆఫ్ 1903) – రాజ్యాంగంలోని ఆర్టికల్ 372 ప్రకారం అనుసరణ – ప్రభావం.*

స్వాతంత్ర్యం సాధించి, కొత్త రాజ్యాంగం అమల్లోకి వచ్చిన తరువాత భారతదేశం సార్వభౌమ ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యముగా మారింది మరియు దీనిని బ్రిటీష్ ఆధీనంలోనిదిగా వర్ణించలేము లేదా పారిపోయిన నేరస్థుల చట్టం , 1881 లోని సెక్షన్ 12 యొక్క అర్థంలో ఆ ఆస్తుల మధ్య ఆర్డర్–ఇన్–కౌన్సిల్ ద్వారా వర్గీకరించబడలేదు. ఇతర బ్రిటిష్ ఆస్తులకు సంబంధించినంత వరకు ఇది విదేశీ దేశంగా మారింది మరియు బ్రిటీష్ ఆధీనంలో నేరాలకు పాల్పడిన వ్యక్తుల అప్పగింతను సార్వభౌమ ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యమైన భారతదేశం మరియు బ్రిటీష్ ప్రభుత్వం మధ్య ఒక ఒప్పందం ద్వారా మాత్రమే పరిష్కరించవచ్చు మరియు తగిన చట్టం ద్వారా అమలు చేయవచ్చు.

భారత నేరస్థుల అప్పగింత చట్టం , 1903 (చట్టం XV ఆఫ్ 1903) రాజ్యాంగంలోని 372 వ ఆర్టికల్ లోని నిబంధనల ప్రకారం స్వీకరించబడింది , అయితే ఈ చట్టం బ్రిటిష్ పార్లమెంటు చట్టం యొక్క ఆమోదించబడని పారిపోయిన నేరస్థుల చట్టం , 1881 లోని ఏ నిబంధనలను పాటించలేదు మరియు అందువల్ల పారిపోయిన నేరస్థుల చట్టం, 1881, లోని సెక్షన్ 12 మరియు సెక్షన్ 14, భారతదేశానికి వర్తించవు.

క్రిమినల్ అప్పీల్ అధికార పరిధి: క్రిమినల్ అప్పీల్ నం. 33 ఆఫ్ 1953.

క్రిమినల్ రివిజన్ కేసు నెం. 1034 ఆఫ్ 1953 (క్రిమినల్ రిఫరెన్స్ నెం. 51 ఆఫ్ 1953) లో మద్రాసు హైకోర్టు 1953 ఫిబ్రవరి 20 నాటి తీర్పు మరియు ఉత్తర్వుల నుండి భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 132(1) ప్రకారం అప్పీలు

*సి.కె. దఫ్తారీ*, భారతదేశ సొలిసిటర్ జనరల్ , *వి. కె. టి. చారి* , మద్రాసు అడ్వొకేట్ జనరల్ ( *పోరస్ ఎ. మెహతా* మరియు *పి. జి. గోఖలే*, వారితో పాటు) అప్పీలుదారు తరపున.

*ఎం.కె. నంబియార్*, (*ఎస్. సుబ్రమణియన్*, అతనితో పాటు) ప్రతివాది తరపున.

*సి.కె. దఫ్తారీ*, భారత సొలిసిటర్ జనరల్ ( *పోరస్ ఎ. మెహతా* మరియు *పి. జి. గోఖలే* ) ఇంటర్ ర్వీనర్ (భారత ప్రభుత్వం) తరపున.

1954. మే 19. కోర్టు తీర్పును వెలువరించింది,

**మెహర్ చంద్ మహాజన్ ప్రధాన న్యాయమూర్తి.**: – ఇది రాజ్యాంగంలోని ఆర్టికల్ 132 (1) కింద ఒక సర్టిఫికేట్ పై అప్పీల్, ఇది 1953 ఫిబ్రవరి 20వ తేదీన మద్రాస్ హైకోర్టు, పారిపోయిన నేరస్థుల చట్టం, 1881 లోని సెక్షన్ 14 రాజ్యాంగ నిబంధనలకు విరుద్ధంగాను , దాని ప్రభావం వివక్షతతో కూడుకొన్నది కనుక అది చెల్లదని పేర్కొంటూ, ఇచ్చిన తీర్పుకు వ్యతిరేకంగా వచ్చిన అప్పీల్ .

పారిపోయిన నేరస్థుల చట్టం , 1881 నిబంధనల ప్రకారం జారీ చేసిన అరెస్టు వారెంట్ల మేరకు భార్యా భర్తలను అరెస్టు చేసి మద్రాసు ఎగ్మూర్ లోని చీఫ్ ప్రెసిడెన్సీ మెజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరిచారు. బారిస్టర్ అయిన శ్రీ మీనన్ కాలనీ ఆఫ్ సింగపూర్ లో న్యాయవాదిగా మరియు సొలిసిటర్ గా ప్రాక్టీస్ చేస్తున్నారు. మద్రాసు హైకోర్టులో న్యాయవాది అయిన శ్రీమతి మీనన్ ఇటీవలి వరకు కాలనీ ఆఫ్ సింగపూర్ శాసనమండలి సభ్యురాలిగా పనిచేశారు. వీరిద్దరూ 1952 జూలై తర్వాత కొన్నాళ్లకు భారతదేశంకు వచ్చారు. 1952 ఆగస్టు 22న మద్రాసు ప్రభుత్వంవారు చీఫ్ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేట్ మద్రాసుకు, భారత ప్రభుత్వానికి , సింగపూర్ వలస కార్యదర్శికి మధ్య జరిగిన సంప్రదింపుల ప్రతులను సింగపూర్ మూడవ పోలీసు మేజిస్ట్రేట్ జారీ చేసిన వారెంట్ల కింద మీనన్ లను అరెస్టు చేసి కాలనీ ఆఫ్ సింగపూర్ కి రప్పించడానికి భారత ప్రభుత్వ సహాయాన్ని కోరింది. శ్రీ మీనన్ గారు నేరపూరిత విశ్వాస ఉల్లంఘనకు పాల్పడినట్లు అనేక అభియోగాలు మోపబడ్డాయి మరియు శ్రీమతి మీనన్ ఆ నేరాలకు ప్రేరేపించారనే అభియోగము మోపబడినది.

మీనన్లను ప్రెసిడెన్సీ మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచినప్పుడు , వారి అరెస్టు యొక్క చెల్లుబాటును ప్రశ్నించారు. భారత పౌరులైన తాము లొంగిపోలేమని వారు వాదించారు. ఈ వారెంట్లు సివిల్ స్వభావం కలిగిన విషయాలకు సంబంధించినవి మరియు కేవలం రాజకీయ కక్షల కారణంగా వారిని వేధించే ఉద్దేశ్యంతో మరియు వారిపై కోర్టును తప్పుదోవ పట్టించే ఉద్దేశ్యంతో క్రిమినల్ నేరాల రంగును పూయబడి

మరియు చెడు విశ్వాసంతో జారీ చేయబడ్డాయి. పారిపోయిన నేరస్థుల చట్టంలోని నిబంధనలకు అనుగుణంగా వారిపై చర్యలు తీసుకోవాలని కోరడం భారత రాజ్యాంగానికి విరుద్ధమైనది మరియు అవి చెల్లుబాటు కావని మరియు అమలు చేయుటకు వీలు కాదని విన్నవించారు.

భారత నేరస్థుల అప్పగింతల చట్టం, 1903, దానిలోని నాల్గవ అధ్యాయంను కొనసాగించడం ద్వారా, భారత రాష్ట్రపతి పారిపోయిన నేరస్థుల చట్టం , 1881ను అమలు చేయాలని భావించి ఉండవచ్చునని ప్రెసిడెన్సీ మేజిస్ట్రేట్ అభిప్రాయమును వ్యక్తం చేశారు, కాని దానిని తగిన విధంగా స్వీకరించడం గాని లేదా సవరించకపోవడం వల్ల ఆ ఉద్దేశ్యాన్ని , చట్టంలోని నిబంధనలను అమలు చేయడం అసాధ్యంగా మారింది. అవి భారత *గణతంత్రం* యొక్క సార్వభౌమ హోదాకు అసంగతముగా మరియు విరుద్ధంగా ఉన్నాయి. అయితే , క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ , సెక్షన్ 432, చట్టం XXIV ఆఫ్ 1951 ద్వారా సవరించబడిన, నిబంధనలను దృష్టిలో ఉంచుకుని, ఆయన హైకోర్టు యొక్క నిర్ణయంలోని చట్టపరమైన ఈ క్రింది ప్రశ్నలను ప్రస్తావించారు: –

(1) 1950 జనవరి 26 తరువాత భారతదేశం సార్వభౌమ , ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా అవతరించినప్పుడు పారిపోయిన నేరస్థుల చట్టం, 1881 భారతదేశానికి వర్తిస్తుందా?

(2) ఒకవేళ అది వర్తించినా , అది లేదా దాని లోని ఏవైనా నిబంధనలు , ముఖ్యంగా దాని రెండవ భాగం భారత రాజ్యాంగానికి విరుద్దమా, అందువల్ల అది చెల్లదా లేదా అమలు పరచుటకు వీలుకాదా .

రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 ద్వారా చట్టం అందరికి సమాన రక్షణ హక్కును ప్రాథమిక హక్కుగా హామీ ఇవ్వబడినది , పారిపోయిన నేరస్థుల చట్టంలోని సెక్షన్ 14 దీనికి విరుద్ధంగా ఉందని, ఆ మేరకు చెల్లదని, అప్పీలుదారునిపై అమలు చేయలేమని హైకోర్టు పేర్కొన్నది. ఈ విధంగా ప్రస్తావించిన రెండవ ప్రశ్నకు ప్రతిస్పందకులకు అనుకూలంగా సమాధానం ఇవ్వబడింది , మొదటి ప్రశ్నకు సమాధానం ఇవ్వాల్సిన అవసరం లేదని భావించారు. ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో అప్పీలు చేసుకునేందుకు రాజ్యాంగంలోని ఆర్టికల్ 132(1) ప్రకారం మద్రాసు రాష్ట్రానికి అనుమతి మంజూరు చేశారు. భారత ప్రభుత్వం వారి అభ్యర్థన మేరకు జోక్యం చేసుకునేందుకు అనుమతించింది.

1881 నాటి పారిపోయిన నేరస్తుల చట్టం రాష్ట్రపతి నిర్దిష్ట ఉత్తర్వులకు అనుగుణంగా లేదని , భారత పార్లమెంటు దాని తరహాలో ఎలాంటి చట్టాన్ని రూపొందించలేదని మధ్యవర్తి తరఫున , మద్రాసు రాష్ట్రం

తరఫున సొలిసిటర్ జనరల్ వాదనలు వినిపించారు.అయితే పారిపోయిన నేరస్తుల చట్టాన్ని స్వీకరించకపోవడం వల్ల
రాజ్యాంగం అమల్లోకి వచ్చిన తరువాత భారత భూభాగంలో ఇది చట్టంగా అమలులో ఉందా లేదా అనే ప్రశ్నను ఏ విధంగానూ ప్రభావితం చేయలేదని ఆయన వాదించారు. ఆధారంగా చూపబడిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 372 (1) ఈ విధంగా ఉంది: –

"ఆర్టికల్ 395 లో పేర్కొన్న చట్టాలను ఈ రాజ్యాంగం రద్దు చేసినప్పటికీ, ఈరాజ్యాంగంలోని ఇతర నిబంధనలకు లోబడి, ఈ రాజ్యాంగం ప్రారంభానికి ముందు భారత భూభాగంలో అమలులో ఉన్న అన్ని చట్టాలు సమర్థవంతమైన శాసనసభ లేదా ఇతర సమర్థవంత మైన అధికారంచే మార్చబడేవరకు లేదా రద్దు చేయబడే వరకు లేదా సవరించబడే వరకు కొనసాగుతుంది ."

రాజ్యాంగం ప్రారంభం కావడానికి ముందు భారత భూభాగంలో అమల్లో ఉన్న చట్టమే ఈ చట్టం అని, అది ప్రారంభమైన నాటి నుండే ఈ ఆర్టికల్ లోని నిబంధనల ప్రకారం అమలులో ఉందని పేర్కొన్నారు. 1903 నాటి భారత నేరస్తుల అప్పగింత చట్టంలో చేసిన మార్పులు 1881 నాటి పారిపోయిన నేరస్తుల చట్టం, దానిలోని వివిధ నిబంధనలు సజీవంగా ఉంచబడినదని పేర్కొన్నారు.

మీనన్ లను అరెస్టు చేసిన సెక్షన్లు 12, 14లతో కూడిన పారిపోయిన నేరస్థుల చట్టం , 1881లోని 11వ భాగం రాజ్యాంగం అమల్లోకి వచ్చిన తర్వాత అమల్లోకి వచ్చిందా లేదా అని నిర్ణయించడానికి , చట్టంలోని సంబంధిత నిబంధనలను ప్రశ్నించడం అవసరం. బ్రిటిష్ పార్లమెంటు రూపొందించిన పారిపోయిన నేరస్థుల చట్టం, 1881 నాలుగు భాగాలుగా విభజించబడింది మరియు 41 సెక్షన్లు కలదు. చట్టంలోని మొదటి భాగం సెక్షన్ 9 లో పేర్కొన్న నేరాలకు సంబంధించినది. ఈ భాగంలోని సెక్షన్ 5 ప్రకారం, పారిపోయిన వ్యక్తిని అరెస్టు చేసినప్పుడు మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచాలి , అతను అదే పద్ధతిలో కేసును విచారిస్తాడు మరియు పారిపోయిన వ్యక్తి తన పరిధిలో చేసిన నేరానికి పాల్పడినట్లుగా అదే అధికార పరిధి మరియు అధికారాలను కలిగి ఉంటారు , మరియు పారిపోయిన వ్యక్తిని అరెస్టు చేయడానికి ఆమోదించిన వారెంట్ సక్రమంగా ధృవీకరించబడినట్లయితే ,మరియు మేజిస్ట్రేట్ సాధారణంగా నిర్వహించే చట్టం ప్రకారం అటువంటి సాక్ష్యాలు సమర్పించబడితే , పారిపోయిన వ్యక్తి

వారెంట్ లో పేర్కొన్న నేరానికి పాల్పడ్డాడని మరియు ఈ చట్టంలోని ఈ భాగంలో ఉన్న నేరం ఒక బలమైన లేదా సంభావ్య అంచనాను లేవనెత్తుతుంది మరియు

పారిపోయిన నేరస్థుడి కోసం ఎదురు చూస్తున్న జైలుకు నేరస్థుడిని పంపిన తరువాత మేజిస్ట్రేట్ , యునైటెడ్ కింగ్ డమ్ లో ఉంటే విదేశాంగ మంత్రికి , బ్రిటిష్ ఆధీనంలో ఉంటే ఆ ఆధీనపు గవర్నర్ కు , ఆ కేసుకు సంబంధించిన జైలుకు పంపబడిన ధృవీకరణ పత్రాన్ని మరియు అతను తగినదని భావించే కేసు యొక్క ఇతర నివేదికలను తక్షణమే పంపాలి ఈ చట్టంలోని రెండవ భాగంలో మొదటి సెక్షన్ అయిన సెక్షన్ 12 ఈ విధంగా ఉంది: –

"ఈ చట్టంలోని ఈ భాగం బ్రిటీష్ ఆధీనంలో ఉన్న సమూహాలకు మాత్రమే వర్తిస్తుంది , వాటి సన్నిహిత్యము లేదా ఇతరత్ర కారణాల వలన ,మహారాణివారికి దీనిని వర్తింపజేయడం ప్రయోజనకరం అని అనిపించవచ్చు.

మహారాణివారు ,ఎప్పటికి అప్పుడు ఉత్తర్వులు ద్వారా ఈ చట్టంలోని ఈ భాగంలో పేర్కొన్న బ్రిటీష్ ఆస్తుల సమూహానికి వర్తింపజేయాలని ఉత్తర్వులులో పేర్కొనవచ్చు, మరియు అదే ఉత్తర్వులలో గాని లేదా తదుపరి ఇచ్చే ఉత్తర్వులలో గాని చట్టం లోని ఈ భాగాన్ని వర్తింపజేయడం ద్వారా కొన్ని నేరాలను మినహాయించాలని మరియు షరతుల ద్వారా పరిమితం చేయడానికి , మినహాయింపులు మరియు అర్హతలు చట్టంలోని ఈభాగాన్ని వర్తింపచేయడం ప్రయోజనకారంగా భావించవచ్చు."

ప్రతివాదులకు సంబంధించినంతవరకు నేరుగా సూచించే సెక్షన్ 14 ఈ క్రింది విధంగా ఉంది:

" మేజిస్ట్రేట్ వారి ముందుకు అలా పట్టుబడిన వ్యక్తిని తీసుకువస్తారో , ఈ చట్టం నిర్దేశించిన విధంగా వారెంట్ సరిగ్గా ధృవీకరించబడిందని మరియు దానిని జారీ చేయడానికి చట్టబద్ధమైన అధికారం ఉన్న వ్యక్తి ద్వారా జారీ చేయబడిందని సంతృప్తి చెందితే , మరియు వారెంట్లో పేర్కొన్న ఖైదీ వివరాలు లేదా ఇతరత్రా వివరించిన వివరాల ప్రమాణం చేసిన వ్యక్తి ఒకరే అని సంతృప్తి చెందితే , వారెంట్ జారీ చేయబడిన అటువంటి ఖైదీని బ్రిటిష్ ఆధీనంలోకి తిరిగి పంపమని ఆదేశించవచ్చు , మరియు ఆ ప్రయోజనం కోసం వారెంట్ జారీ చేయబడిన వ్యక్తి లేదా వారిలో ఎవరైనా లేదా అంతకంటే ఎక్కువ మందిని కస్టడీలోకి తీసుకొని , సముద్రం ద్వారా లేదా ఇతరత్రా వారెంట్ జారీ చేసిన బ్రిటీష్ ఆధీనంలోకి తీసుకువెళ్ళాలని ఆదేశించవచ్చు , అక్కడ అతను పట్టుబడినట్లుగా చట్టప్రకారం వ్యవహరించుట కొరకు , తిరిగి పంపడం కొరకు అటువంటి ఆదేశాలను మేజిస్ట్రేట్ తన అధికారం ద్వారా వారెంట్ ను జారీచేయవచ్చు మరియు దాని కాలపరిమితి ప్రకారం అమలు చేయవచ్చు."

ఈ చట్టంలోని మొదటి భాగం, రెండవ భాగంలోని నిబంధనల మధ్య పోలికను పరిశీలిస్తే,

నేరలకు సంబందించి , మొదటి భాగం ఒక పారిపోయిన నేరస్థుడు , మేజిస్ట్రేట్ ముందు సమర్పించిన సాక్ష్యాల ఆధారంగా అతనిపై బలమైన లేదా సంభవమైన కేసు ఉందని సంతృప్తి చెందితే తప్ప జైలుకు పంపాడానికిగాని లేదా లొంగిపోడానికి వీల్లేదని స్పష్టంగా తెలుపుతుంది . చట్టం యొక్క రెండవ భాగం ద్వారా నిర్వహించబడే ఒక పారిపోయిన వ్యక్తికి సంబంధించి , అతని లొంగుబాటుకు ముందు అటువంటి నిర్ధారణకు రావలసిన అవసరం లేదు. ఈ విధంగా చట్టంలోని రెండు భాగాలు నిర్దేశించిన పారిపోయిన నేరస్థుల లొంగిపోవడానికి సంబందించిన విధానంలో గణనీయమైన మరియు భౌతిక వ్యత్యాసం ఉంది.

పారిపోయిన నేరస్థులను వివిధ కేటగిరీలుగా వర్గీకరించి , ఆ తర్వాత ప్రతి తరగతితో వ్యవహరించడానికి చట్టం ఒక విధానాన్ని నిర్దేశించింది . యునైటెడ్ కింగ్ డమ్ మరియు బ్రిటిష్ డొమినియన్లు మరియు విదేశాలలో ఎక్కడ అయితే క్రౌన్ పరిధిని అమలు చేస్తుందో, విదేశాలలో నేరాలకు పాల్పడిన వ్యక్తులకు సంబంధించి , వారిని సరెండర్ చేయడానికి ముందు చట్టం యొక్క మొదటి భాగం నిర్దేశించిన ప్రక్రియను అనుసరించబడుతుంది మరియు వారిపై ప్రాథమిక కేసు రుజువైతే తప్ప వారిని అప్పగించలేము.

విదేశాలతో నేరస్థుల అప్పగింత అనేది అసాధారణ సందర్భాల్లో తప్ప , ఒప్పందాలు లేదా అంతర్గతంగా చేసిన ఏర్పాట్ల ద్వారా నియంత్రించబడుతుంది. యునైటెడ్ కింగ్ డమ్ మరియు భారతదేశంలోని స్థానిక రాష్ట్రాల మధ్య నేరస్థుల అప్పగింత భారతీయ అప్పగింత చట్టం ద్వారా నిర్వహించబడుతుంది. ఆ చట్టంలోని నిబంధనల ప్రకారం ఆయనకు వ్యతిరేకంగా ప్రాథమిక కేసు నమోదు చేస్తే తప్ప పట్టుబడిన ఏ వ్యక్తినీ సరెండర్ చేయడానికి వీల్లేదు. అయితే బ్రిటీష్ ఆధీనములోని ప్రాంతాల మధ్య జరిగే అప్పగింతలను ఈ చట్టం భిన్నంగా వ్యవహరిస్తుంది. ఒక ఆర్డర్ ఇన్ కౌన్సిల్ ద్వారా వారి అనుబంధం మొదలైనవాటిని బట్టి వాటిని సమీకరించి మరియు ఒక భూభాగంగా పరిగణించారు మరియు ఈ సమూహం ఆర్డర్ ఇన్ కౌన్సిల్ మరియు అప్పగింత షరతుల ద్వారా మార్పులు మరియు సవరింపులకి లోబడి ఉంటుంది మరియు నేరస్థుల అప్పగింత షరతులను కూడా అటువంటి ఉత్తర్వుల ద్వారా సిఫారసు చేయవచ్చు.

1918 జనవరి 2 నాటి ఒక ఉత్తర్వు చట్టం యొక్క రెండవ భాగం ప్రయోజనాల కోసం బ్రిటిష్ ఇండియాతో ఈ క్రింది బ్రిటిష్ ఆధీనములోని మరియు రక్షిత రాష్ట్రాలను కలిపి ఒక సమూహంగాఏర్పాటు చేసింది.: – సిలోన్ , హాంగ్ కాంగ్, జలసంధి సెటిల్మెంట్లు , ఫెడరేటెడ్ మలయ్ స్టేట్స్ , జోహోర్, కెడా మరియు పెర్లిస్ , కెలాంటన్, ట్రెంగను, బ్రూనై, నార్త్ బోర్నియో మరియు సారవాక్. ఉత్తర్వులలోని నిబంధనలు ఈ విధముగా వుంది:

“1885 డిసెంబర్ 12వ తేదీన విక్టోరియా మహారాణి ఇచ్చిన ఉత్తర్వు ప్రకారం 1881 పారిపోయిన నేరస్తుల చట్టంలోని II వ భాగం అందులో పేర్కొన్న బ్రిటిష్ ఆధీనములోని సమూహానికి , అంటే ఈస్ట్ ఇండియన్ టెరిటరీస్, సిలోన్, జలసంధి సెటిల్మెంట్లు కు వర్తింపజేయాలని ఆదేశించింది.

జలసంధి సెటిల్మెంట్లు అండ్ రక్షణ దేశాల పారిపోయిన నేరస్తుల ఆర్డర్ ఇన్ కౌన్సిల్ , 1916 ప్రకారం, జలసంధి సెటిల్మెంట్లు మరియు రక్షణ దేశాల పారిపోయిన నేరస్తుల ఆర్డర్ ఇన్ కౌన్సిల్, 1917 ద్వారా సవరించబడింది , పారిపోయిన నేరస్థుల చట్టం 1881, మొదట షెడ్యూల్లో క్రమంలో పేర్కొన్న ఉత్తర్వుల ప్రకారం రక్షిత రాజ్యాలు బ్రిటిష్ స్వాధీనంలో పేర్కొన్నట్లు వర్తిస్తాయి.

అయితే, వాటి మధ్య అనుబంధం ఉండి , తరచూ జరిగే సందేశంల కారణంగా 1881 నాటి పారిపోయిన నేరస్తుల చట్టంలోని రెండవ భాగాన్ని పైన పేర్కొన్న బ్రిటిష్ ఆధీనములు, సంరక్షిత రాష్ట్రాలకు వర్తింపజేయడం న్యాయ పరిపాలనకు ఉపయుక్తము అని మహారాజు వారు భవించి , ఆయా రాష్ట్రాల పాలకులు వారు ఆ దరఖాస్తును అభ్యర్థించారు.

కనుక ఇప్పుడు, 1881 మరియు 1915 ల పరారైన నేరస్థుల చట్టాల విషయంలో మహారాజుకు ఉన్న అధికారాలను బట్టి, మరియు మరోవిధంగా మహారాజు , ప్రివీ కౌన్సిల్ సలహాతో ఆజ్ఞాపించడానికి సంతోషిస్తున్నాడు, తద్వారా ఈ క్రింది విధంగా ఆజ్ఞాపించబడింది: –

1918 ఫిబ్రవరి మొదటి రోజున మరియు ఆ తర్వాత, 1885 డిసెంబర్ 12వ తేదీ నాటి ఆర్డర్ ఇన్ కౌన్సిల్ ఇంతకు ముందు జారీ చేసిన ఉత్తర్వులు, చట్టానికి ఇబ్బంది లేకుండా న్యాయబద్ధంగా చేసిన లేదా ఆ తేదీకి ముందు ప్రారంభించిన ఏదైనా చర్యలు పక్షపాతం లేకుండా రద్దు చేయబడుతుంది , మరియు పారిపోయిన నేరస్థుల చట్టం, 1881 యొక్క రెండవ భాగం, ఇక్కడ పేర్కొన్న బ్రిటిష్ ఆధీనములు మరియు రక్షిత రాష్ట్రాల సమూహానికి వర్తిస్తుంది. అంటే బ్రిటిష్ ఇండియా , సిలోన్, హాంగ్ కాంగ్ , స్ట్రెయిట్స్ సెటిల్మెంట్స్, ఫెడరేటెడ్ మలయ్ స్టేట్స్, జొహోర్, కెడా మరియు పెర్లిస్, కెలంతన్, ట్రెంగాను, బ్రూనై, నార్త్ బోర్నియో మరియు సారవాక్."

జూలై 29, 1937 నాటి మరో ఆర్డర్ ఇన్ కౌన్సిల్ ద్వారా , బ్రిటిష్ ఇండియాలో భాగంగా లేని బర్మాను కూడా మునుపటి ఆర్డర్ ఇన్ కౌన్సిల్ లో పేర్కొన్న బ్రిటిష్ ఆధీనములు మరియు రక్షిత రాజ్యాల సమూహంలో చేర్చారు.

ఈ చట్టంలోని పై నిబంధనలను బట్టి , అనుభంధంగా ఉండి, వాటి మధ్య తరచూ పరస్పర సంబంధాలు ఉన్న బ్రిటిష్ భూభాగాలను పారిపోయిన నేరస్థుల చట్టం ప్రయోజనాల కోసం ఒక సమగ్ర భూభాగంగా పరిగణించి, ఈ సమీకృత భూభాగాల్లో నేరాలకు పాల్పడిన వ్యక్తులను అప్పగించే ఉద్దేశ్యం కోసం సంక్షిప్త ప్రక్రియను అవలంబించారని చట్టంలోని పైనిబంధనలను బట్టి , అలాగే ఆర్డర్ ఇన్ కౌన్సిల్ నుండి స్పష్టమవుతోంది. ఆ ఆధీనములలో అమలులో ఉన్న చట్టాలు చాలావరకు ఒకేలా ఉన్నందున , ప్రాథమిక కేసు ఉంటే తప్ప పారిపోయిన ఏఒక్క నేరస్థుడిని సరెండర్ చేసే నిబంధనను ఎత్తివేశారు. భారత నేరస్తుల అప్పగింత చట్టం 1903 ప్రకారం, ఒక వ్యక్తిని అప్పగించడానికి ముందు కూడా ఇదే విధమైన ఆవశ్యకతను చెప్పబడింది.

భారతదేశం సార్వభౌమ ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యము గా అవతరించిన తర్వాత ఈపరిస్థితి పూర్తిగా మారిపోయింది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మరియు కొత్త రాజ్యాంగం అమల్లోకి రావడంతో భారతదేశాన్ని బ్రిటిష్ ఆధీనంలోనిదిగా వర్ణించలేము మరియు ఆ ఆధీనముల సమూహంలో ఒక ఆర్డర్ ఇన్ కౌన్సిల్ ద్వారా వర్గీకరించలేము. వాస్తవానికి చెప్పాలంటే , ఇతర బ్రిటిష్ భూభాగాలకు సంబంధించినంతవరకు ఇది ఒక విదేశీ భూభాగంగా మారింది మరియు భారతదేశంలో ఆశ్రయం పొందుతున్న వ్యక్తుల అప్పగింతను సార్వభౌమ ప్రజాస్వామ్య గణతంత్ర భారతదేశం మరియు బ్రిటీష్ ప్రభుత్వం మధ్య ఒక ఒప్పందం ద్వారా మాత్రమే పరిష్కరించవచ్చు మరియు తగిన చట్టం ద్వారా అమలు చేయవచ్చు. కేంద్ర పార్లమెంటు ఇంతవరకు ఈ అంశంపై ఎటువంటి చట్టాన్ని రూపొందించలేదు మరియు ఈరెండు ప్రభుత్వాల మధ్య ఎటువంటి ఒప్పందం కుదిరిందని సూచించబడలేదు. భారత నేరస్తుల అప్పగింత చట్టం , 1903ను ఆమోదించారు , కానీ బ్రిటిష్ పార్లమెంటు చట్టం అయిన పారిపోయిన నేరస్థుల చట్టం, 1881 తీవ్రంగా ఒంటరిగా మిగిలిపోయింది. ఆ చట్టంలోని నిబంధనలను

భారత పార్లమెంటు చట్టంలో తగిన మార్పులతో వాటిని చేర్చడం ద్వారా మరియు భారతదేశం పారిపోయిన నేరస్థుల చట్టాన్ని రూపొందించడం ద్వారా మాత్రమే భారతదేశంలో వర్తింపజేయగలరు. ఆ దిశగా ఎలాంటి చట్టాలు లేనప్పుడు , రాజ్యాంగంలోని ఆర్టికల్ 372లోని నిబంధనల కారణంగా పారిపోయిన నేరస్థుల చట్టంలోని సెక్షన్ 12 లేదా సెక్షన్ 14 భారతదేశంలో అమలులో ఉందని భావించడం కష్టం. పారిపోయిన నేరస్థుల చట్టం భాగము II వర్తింపచేయుటకు,మొత్తం ఆధారం

పోయినది; భారతదేశం ఇకపై బ్రిటీష్ ఆధీనంలో లేదు మరియు ఇతర బ్రిటిష్ ఆధీనములతో దానిని వర్గీకరించడానికి కౌన్సిల్ లో ఆర్డర్ చేయబడదు. మన రాజ్యాంగంలోని ఆర్టికల్ 372 ఉన్నప్పటికీ భారతదేశం ఇకపై బ్రిటీష్ ఆధీనంలో లేదని , అందువల్ల పారిపోయిన నేరస్థుల చట్టం 1881 భారతదేశానికి వర్తించదు మరియు భారతదేశ భూభాగాలలో చట్టవిరుద్ధమైన నేరాలకు పాల్పడిన విదేశీయులను సరెండర్ చేయడానికి కొత్త ఒప్పందం లేదన్న కారణంతో పారిపోయిన నేరస్థుల లొంగుబాటు విషయంలో బ్రిటిష్ ఆధీనంలో ఉన్న దేశాలు , బ్రిటిష్ ఇండియాతో పాటు ఒక సమూహంగా ఉన్న దేశాలు చట్టబద్ధంగా భారతదేశంతో ప్రతిస్పందించడానికి నిరాకరించవచ్చు. నిజానికి ఈ సమూహంలోని ఇతర సభ్యులు కూడా స్వాతంత్ర్యం సాధించారు. చట్టంలోని సెక్షన్ 12 ప్రకారం ఈ సమూహం యొక్క స్వభావాన్ని లేదా దాని కూర్పును ఎప్పటికప్పుడు మార్చడం లేదా ఆ సెక్షన్ నిర్దేశించిన విధంగా ఎటువంటి చర్యను తీసుకోవడానికి మహారాజుకు సాధ్యం కాదు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 372 ఈ చట్టాన్ని కాపాడదు ఎందుకంటే సమూహం సార్వభౌమ ప్రజాస్వామ్య గణతంత్ర భావనకు విరుద్ధం. పారిపోయిన నేరస్తుల చట్టం 1881లోని రెండవ భాగం అమల్లోకి వచ్చినప్పుడు రాజకీయ నేపథ్యం , రూపురేఖలు పూర్తిగా మారిపోయిన తర్వాత, మారిన పరిస్థితులకు అనుగుణంగా ఆ చట్టాన్ని సమూలంగా చట్టపరంగా మార్చడం సాధ్యం కాదు. మా అభిప్రాయం ప్రకారం , ప్రెసిడెన్సీ మేజిస్ట్రేట్ వ్యక్తం చేసిన తాత్కాలిక అభిప్రాయం సరైనదే మరియు హైకోర్టు ప్రస్తావించిన మొదటి ప్రశ్నకు సమాధానం ఇవ్వనప్పటికీ, మాతీర్పులో, ఆ ప్రాతిపదికన కేసును త్వరగా పరిష్కరించవచ్చు.

భారత నేరస్తుల అప్పగింత చట్టం , 1903 లో చేసిన మార్పులు , అందులో పారిపోయిన నేరస్తుల చట్టం గురించి ప్రస్తావించిన అంశాలను బట్టి, II భాగము తో సహా మొత్తం పారిపోయిన నేరస్థుల చట్టాన్ని రాష్ట్రపతి స్వీకరించారని భావించాలన్న గౌరవ సొలిసిటర్ జనరల్ వాదనకు సరైన ఆధారం ఉన్నట్లు కనిపించడంలేదు. ఆంగ్ల చట్టం ఆధారంగా స్థాపించబడిన భారతీయ నేరస్థుల అప్పగింత చట్టం చాలా భిన్నమైనది. పారిపోయిన నేరస్థుల చట్టం , 1881 యొక్క రెండవ భాగంలోని ఏనిబంధనలను ఇది ప్రత్యేకంగా సజీవంగా ఉంచదు మరియు అందువల్ల భారత నేరస్థుల చట్టం , 1903 యొక్క నాలుగు మూలల పరిధిలో పారిపోయిన నేరస్థుల చట్టం , 1881 యొక్క అనుసరణ లేదు. ఈ పరిస్థితుల్లో పారిపోయిన నేరస్తుల చట్టంలోని సెక్షనులను రూపొందించి భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన తర్వాత తలెత్తిన పరిస్థితులకు వాటిని వర్తింపజేయడం సాధ్యం కాదు. అంతేకాకుండా 1950 నాటి అడాప్టేషన్ ఆఫ్ లాస్ ఆర్డర్ లోని క్లాజ్ 28 కి ఇలాంటి కేసు వర్తించదు. పారిపోయిన నేరస్థుల చట్టం , 1881లోని II

వభాగం కింద భారతదేశంతో సమూహీకరించబడిన బ్రిటిష్ ఆధీనములను ఇప్పుడు భారతదేశం యొక్క విదేశీ రాజ్యాలుగా పరిగణించాలా , మరియు పట్టుబడిన నేరస్థులను భారతదేశ అప్పగింత చట్టం లేదా మరేదైనా చట్టం కింద లొంగదీసుకోవచ్చు అనే ప్రశ్నపై ప్రస్తుత సందర్భంలో చర్చ జరగాల్సిన అవసరం ఉందని మేము భావించడం లేదు. పరారైన నేరస్థుల చట్టం , 1881లోని సెక్షన్ 14 ప్రకారం ప్రతివాదులపై చర్యలు తీసుకున్నందున , తమ ముందు సరిగ్గా లేవనెత్తని లేదా నేరుగా నిర్ణయం తీసుకోని ప్రశ్నలను నిర్ణయించడం ఈ కోర్టు యొక్క పద్ధతి కాదు.

పైన చెప్పిన కారణాలతో , భిన్నమైన ప్రాతిపదికపై ప్రతివాదులకు అనుకూలంగా హైకోర్టు తీసుకొన్న నిర్ణయాన్ని మేము సమర్థిస్తున్నాము , అందువల్ల అప్పీలు విఫలమైవుతుంది మరియు కొట్టివేయబడుతుంది.

అప్పీల్ కొట్టివేయబడింది.